తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్

బుధవారం

12 ఫిబ్రవరి 2025

సంపుటి : 233

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,

– మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను -మిగతా 2 లో



## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో -మిగతా 2 లో

# లోపాలున్నాయి సరిచేయండి



## సీఎం రేవంత్ తో మందకృష్ణ భేటీ

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇద్దరి మధ్య చర్చ
- జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్ నివేదికపై అభ్యంతరాలు
- ఆ లోపాలను సవరించాలని మంద కృష్ణ సూచన
- అధికారులతో చర్చిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్
- వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం చేస్తామని భరోసా

హైదరాబాద్,

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు -మిగతా 2 లో



## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

- ముందు కులగణనలో పాల్గొనండి
- బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా..
- బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్,

బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో



## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

హైదరాబాద్,

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. -మిగతా 2 లో




## అన్ని కేసులను సుప్రీం నిర్వహించలేం

- స్థానిక కోర్టులను ఆశ్రయించాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ,

దేశంలోని వివిధ రాష్ట్రాలు– వివిధ ప్రాంతాల్లోని మూకదాడులు, హింసాత్మక కేసుల విచారణను ఢిల్లీ నుండి నిర్వహించలేమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. విద్వేషపూరిత నేరాలు, మత హింసను నిరోధించడానికి న్యాయబద్ధంగా దర్యాప్తు చేయాలన్న సుప్రీంకోర్టు 2018 తీర్పులో ఇచ్చిన ఆదేశాలను -మిగతా 2 లో

## జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల




న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ -మిగతా 2 లో



## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

- మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

సిద్దిపేట,

:రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ -మిగతా 2 లో

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం


### సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం
- అధికారులతో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి,

సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఏ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. -మిగతా 2 లో





తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# లోపాలున్నాయి సరిచేయండి

(మొదటి తరువాయి)

మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ



వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత




ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

(మొదటి తరువాయి)

నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళు_న్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు

# రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

(మొదటి తరువాయి)

నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు



మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

# రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

**-ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం**

**అమరావతి**

దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

# పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

(మొదటి తరువాయి)

పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది

# ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఊపందుకుంటు న్నాయన్నారు.దహెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. .

# రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

(మొదటి తరువాయి)

వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

# కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

(మొదటి తరువాయి)

కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# అన్ని కేసులను సుప్రీం నిర్వహించలేం

(మొదటి తరువాయి)



అనుసరించి.. స్థానిక కోర్టులు, రాష్ట్ర అధికారులను ఆశ్రయించాల్సిందిగా బాధితులకు సూచించింది.నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. మూకదాడుల బాధితులకు 'ఒకేవిధమైన' పరిహారం చెల్లించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. 'బాధితులు కేసు కేసుకి భిన్నంగా ఉంటారు. కొంతమందికి తీవ్రమైన గాయాలు కావచ్చు, మరికొంతమందికి అంత బాధాకరంగా ఉండకపోవచ్చు. ఒకేవిధమైన పరిహారం ఇవ్వాలని ఆదేశించడంతో బాధితులకు అన్యాయం జరుగుతుంది. గాయాల తీవ్రతను అనుసరించి ఆయా రాష్ట్రాలు నష్టపరిహారాన్ని నిర్ణయించాలి' అని జస్టిస్ గవై ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-హ్యాండ్ బుక్ పై ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి**
**-సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 11(తరంగాలు) ఖమ్మం :**
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్,స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ జారీ,ఓటర్ల జాబితా ప్రచురణ,నామినేషన్ల స్వీకరణ,అభ్యర్థుల నామినేషన్లు నమోదు,నామినేషన్ల స్క్రూటినీ,నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు,వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ,నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన,పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని,గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు.మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని,అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని,నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా.తప్పకుండా పాటించాలని అన్నారు.నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు.ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు.3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని,అభ్యర్థి వయస్సు, కులం,నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా,సంతకాలు ఉన్నాయా,వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు.రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు.తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్,నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు.అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని,అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు.సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టడం,భయభ్రాంతులకు గురి చేయడం నేరమని,దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.స్టేజి 2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని,పి.ఓ,ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు.అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ,ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు.ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు,పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.ఎన్నికలు,పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు.ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు.ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని,దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని,నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని,సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు.అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని,కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు.నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రుటిని తేదీ,సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని,స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా,నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని,ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని,7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని,3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత,ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ.రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జె యు - ఎన్ యు జె (ఇండియా) మండల కమిటీ అధ్యక్షులుగా మంద విక్రమ్ నియామకం



టీఎస్ జె యు- ఎన్ యు జె (ఇండియా) మండల కమిటీ అధ్యక్షులుగా మందవిక్రమ్ నియామకం.. నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్...




**కేసముద్రం, ఫిబ్రవరి 11, (తరంగాలు)**
తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ - నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) కేసముద్రం మండల కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కేసముద్రం మండల అధ్యక్షులుగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన గంధసిరి యాకయ్య,కోశాధికారిగా నారాయణపురం గ్రామానికి చెందిన తాడూరి ఉమా మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులుగా సోమారపు శ్రీరాములు, కందుకూరి రాజేంద్ర చారి, కార్యవర్గ సభ్యులుగా చల్లమల్ల కిరణ్, మిట్ట గడుపుల మహేందర్, జన్ను శ్రీను, కాసు సతీష్, బోడ ప్రశాంత్ ,గంధం భరత్, జగన్ తదితరులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు మంద విక్రమ్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ, నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం జరుగుతుందని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ వృత్తిని భద్రతతో నిత్యం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్న జర్నలిస్టు ప్రతినిధుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా,నిత్యం ప్రజా సమస్యలపై పోరాడటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా బాధ్యులకు,సంఘం సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సాయం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 11,(తరంగాలు):**
మండలం లోని ఓబులపూర్ గ్రామంలో చీపురు సాయమ్మ అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి. 5000రూపాయలు ఆర్థిక సాయం చేసిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ మాజీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఐదు రోజులపాటు భజనలు



**గణపురం, ఫిబ్రవరి 11 (తరంగాలు)**
మండలంలోని ధర్మ రావు పేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శనివారం వరకు ఐదు రోజులపాటు ధార్మిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించనున్నారుధర్మరావుపేట దేవాలయంలో భజనలకు అవకాశం కల్పించిన వరంగల్ ఉమ్మడి జిల్లా టిటిడి కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తికి ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గ్రామస్థులు భజన మండలి సభ్యులు సహకరించాలని సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# మోడల్ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి


**ప్రిన్సిపల్ తిరుపతి**



**గణపురం ఫిబ్రవరి ౦11 (తరంగాలు)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతిలో100 సీట్లు7వ తరగతి నుండి 10 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి సూచించారు.

# ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు

**-మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య వెల్లడి**




**కేసముద్రం, ఫిబ్రవరి 11, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా ఎస్.పి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య హెచ్చరికలు చేశారు.మహబూబాబాద్ రూరల్, కేసముద్రం,కురవి, మండలాల్లో ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవన్నారు.ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి కోర్టు లో డిపాజిట్ చేస్తామని,గతం లో ఇట్టి ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయబడునని,మరల ఇసుక రవాణా చేయబడినట్లైతే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ**






**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 11(తరంగాలు) ఖమ్మం :** ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు.కేంద్ర ఎలక్ట్రానిక్స్,ఐటి మంత్రిత్వ శాఖ,ఐసియా ప్రాజెక్ట్ ద్వారా,యన్ఐసి,సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని,ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు.వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్,డి.ఐ.ఏ.భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం,సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అరూరికి సీయోను ప్రార్థన మందిరం సంఘస్తుల పరామర్శ

**అరూరి మాతృమూర్తి వెంకటమ్మకు ఘన నివాళులు**





**వర్ధన్నపేట,11ఫిబ్రవరి, తరంగాలు:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ను సీయోను ప్రార్థన మందిరం సంఘ కాపరి పాస్టర్ జె ప్రభాకర్ ఆధ్వర్యంలో సంఘస్తులు పరామర్శించారు. ఇటీవలే అరూరి రమేష్ మాతృమూర్తి అరూరి వెంకటమ్మ మృతి చెందగా మంగళవారం జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలోని అరూరి రమేష్ స్వగృహంలో వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని ఐపీసీ సీయోను ప్రార్థన మందిరం సంఘ కాపరి పాస్టర్ జె ప్రభాకర్, సంఘస్తులు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# హనుమాన్ ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులు బిల్లా ఆర్థిక సహాయం

**45116 రూపాయలు అందజేత**



**రాయపర్తి,11ఫిబ్రవరి,తరంగాలు:** శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుదీర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తులు టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుదీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనవంతుగా 45116 రూపాయలు విరాళంగా అందించి టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సోమనాయక్, ఎల్లయ్య,రవీందర్ నాయక్,డీలర్ పేరియా నాయక్, వసుంధర నాయక్,బద్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్,గ్రామస్తులు,యూత్ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి11(తరంగాలు) ఖమ్మం :** జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు,5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి,ఓ.పి.ఓ.లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు,7898 ఓ.పి.ఓ.లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు.రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డిఓలు నరసింహా రావు,ఎల్.రాజేందర్,జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ.నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ.రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మోడ్రన్ ధోబి ఘాటులను వెంటనే పూర్తి చేయాలి

**-ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి**
**-రజకులకు ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి**
**-తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్**







**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు పట్టణంలో రెండు కోట్ల నిధులు కేటాయించి మోడ్రన్ ధోబిఘాటులను ప్రారంభించి అసంపూర్తిగా బేస్మెంట్ ,పిల్లర్ల వరకు నిర్మాణం చేసి అసంపూర్తిగా నిర్మాణం చేపట్టారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్నటువంటి మోడ్రన్ ధోబి ఘాటును వెంటనే పూర్తి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్నా ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు .ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకున్న వృత్తిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఒక్కోవృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారని, ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది . ఇందిరమ్మ పథకంలో బీసీ ఏ కోటలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ ఇవ్వాలని , ప్రమాద బీమా వర్తింపజేయాలని ,వృత్తి చేసుకుంటూ చనిపోయిన వృత్తిదారులందరికీ 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్లో రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రజకులకు ఇచ్చినటువంటి హామీలన్నింటిని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈసభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజు, వృత్తిదారులు ఆలేటి బాలరాజ్ ,నమిలే బాలమని ,నమిలే కవిత ,మద్రిపల్లి ప్రకాష్, వడ్డేమాన్ సత్తయ్య ,గాజరాజుల లాలయ్య, వడ్డెమాను అశోకు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడి హేయమైన చర్య

**-దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం విజ్ఞప్తి**



**పర్వతగిరి,11ఫిబ్రవరి,తరంగాలు:** చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడి హేయమైన చర్య అని,దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన రామ రాజ్య స్థాపన సంస్థ వ్యవస్థాపకులు వీర రాఘవరెడ్డి పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయమైన బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ దాడిపై ఖండించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్,వివిధ సంఘాల నాయకులు వల్లందాస్ లక్ష్మణ్,నకరకంటి రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బీజేపీ రాష్ట్ర నేత,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు పలువురి పరామర్శ





**వర్ధన్నపేట,11ఫిబ్రవరి,తరంగాలు:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ను వర్ధన్నపేట టౌన్, ఇల్లంద గ్రామాలకు చెందిన పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ మరణించగా మంగళవారం జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలోని అరూరి రమేష్ నివాసంలో వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్,పెద్దగోని కవిరాజ్,పోశాల మురళి, జర్నలిస్టులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, వర్ధన్నపేట పట్టణానికి చెందిన అంబేద్కరిజం జాక్ చైర్మన్ తుమ్మల శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు పూజారి రఘు, తదితరులు అరూరి రమేష్ ను పరామర్శించి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఎన్.ఎఫ్.హెచ్.సి ఫౌండేషన్ - బ్రహ్మ సమాజ్ మిషన్ ల ఆధ్వర్యంలో పుస్తకాల ఉచిత పంపిణి

**-ఐఐటి, నీట్ అవగాహనా మరియు ప్రేరణ సదస్సు**




**కేసముద్రం, ఫిబ్రవరి 11, (తరంగాలు)** కేసముద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ మరియు బ్రహ్మ సమాజ్ సౌజన్యంతో మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా – వ్యవస్థాపకుడు,సైంటిస్ట్ మోహన్ గైడెన్స్ మేరకు పదవ తరగతి ఆల్-ఇన్-వన్ గైడ్స్,పాలిటెక్నిక్,జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్,ఇంగ్లీష్ వ్యాకరణం,డిక్షనరీ,పెన్స్,రీజనింగ్,స్పోకెన్ ఇంగ్లీష్, అబ్దుల్ కలాం, వివిధ పుస్తకాలు విద్యార్థులకు మరియు స్కూల్ లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేయడం జరిగిందని ఫౌండేషన్ సేవ సైనికులు సుమన్ మరియు నరేష్ సీనియర్ డేటా ఇంజనీర్ తెలియజేసారు.ఫౌండేషన్ సభ్యులు సుమన్ మరియు నరేష్ విద్యార్థులకు మోటివేషన్,కెరీర్ గైడెన్స్,ఐఐటి,నీట్,మిగతా ముఖ్యమైన పోటీ పరీక్షల అవగాహనా,నాణ్యమైన చదువు,సమయం విలువ గూర్చి తెలియజేస్తూ,పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ 2010 వ సంవత్సరం నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు అవకాశాలను అందిస్తూ,వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో ముందుకు సాగుతోందని తెలిపారు.పాఠశాల సిబ్బంది నర్సింహా రెడ్డి, గంగుల కమలాకర్, పి.ఈ.టి. రాజేందర్ కొమ్ము,చందర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఫౌండేషన్ పుస్తకాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఊరూరా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మున్షిని కలిసిన ఏఎంసి చైర్మన్ వెంకటయ్య**



**వర్ధన్నపేట,11ఫిబ్రవరి, తరంగాలు:** స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమేనని, వచ్చే స్థానిక ఎన్నికల్లో పల్లెపల్లెనా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవరాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,తూల్ల రవి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు ఖాయమని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని తెలిపారు.ముఖ్యంగా గత ముప్పై ఏళ్ల ఎస్సీ వర్గీకరణ కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని,అదేవిదంగా వందేళ్ల చరిత్రలో చేయని కుల గణనను దిగ్విజయంగా పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు.రాష్ట్ర రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా రైతు ఆత్మీయ భరోసా,సన్న వడ్లకు 500 వందల బోనస్,రెండు లక్షల పంట రుణమాఫీ,10సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని తెలంగాణ ఇంచార్జ్ మున్షికి వివరించడం జరిగిందన్నారు.

## రంగరాజన్ పై దాడి వ్యక్తిపై దాడి కాదు ఇది వ్యవస్థపై దాడి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ బిజెపి నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** రంగారెడ్డి జిల్లా చిలుకూరు మండలం చిలుకూరు వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడి అమానుషమని నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు ఖండించారు. మంగళవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తున్న రంగరాజన్ పై దాడి అమానుషమని ఈ దాడిని సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. హిందూ సంఘాల పేరుతో దాడులు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. రామరాజ్యం సంస్థ పేరుతో రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణరాజ్యం చేయాలనుకుంటే సహించేది లేదని అన్నారు. రామరాజ్యం పేరుతో అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని నిరంతరం దైవ సేవలో నిమగ్నమయ్యే రంగరాజన్ సౌందర్ రాజన్ కుటుంబాల పరిస్థితి ఇలా ఉందంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని రంగరాజన్ పై దాడి వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

## మోత్కూర్ పట్టణంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ గొప్ప జాతీయ వాది, అద్భుతమైన నిర్వహకులు, ఏకాత్మ మానవతావాదానికీ మార్గదర్శకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా,జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, పట్టణ బిజెపి అధ్యక్షురాలు చాడ మంజుల,మాజీ పట్టణ అధ్యక్షుడు సోమయ్య,మహిళ నాయకురాలు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**ఘనంగా నివాళులు అర్పించిన ఆత్మకూరు(ఎం) భారతీయ జనతా పార్టీ**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పండిట్ దిన్ దయాల్ కి నివాళులర్పిస్తూ బిజెపి మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఒక గొప్ప జాతీయవాది ఏకత్వ మానతవాది అంత్యోదయ అభ్యున్నతవాది చిట్టచివరణ పేద ప్రజలకు ఫలాలు అందాలనే వ్యక్తి స్వతంత్ర సమరయోధుడు భారతీయ జనసంఘ వ్యవస్థాప నాయకుడు దేశ ప్రజల కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహానీయుడు ఫిబ్రవరి 11 సమర్పణ దివాస్ జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా స్పోప్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, రాగటి మచ్చగిరి, బీజేవైఎం నాయకుడు బండారి సాయి,తదితరులు పాల్గొన్నారు.

## మాజి ఎం ఎల్ ఎ అరూరి ని పరామర్శించిన మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 11,(తరంగాలు):** బీజేపీ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో చనిపోగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ను ఎన్ యస్ యు ఐ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్ కలిసి వెంకటమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాదెపాక అయోధ్య, నాయకులు ఎడ్ల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి ఉత్సవాలకు బిఆర్ఎస్ నాయకులు పరుపాటి రూ.50 వేలు ఆర్థిక సహాయం



**రాయపర్తి,11ఫిబ్రవరి,తరంగాలు:** దుర్గమ్మ తల్లి ఉత్సవాల నిర్వహణకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో మరి కొద్ది రోజుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించే దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా మారమ్మ పండుగ సందర్భంగా ఎస్సి కాలనీ కుల పెద్దలకు మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం





**-ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి**
**-వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రత పాటించాలి**
**-ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**-ఆరోగ్య సూత్రాలను పాటించి ఆదాయాన్ని పెంపొందించుకోవాలి**
**-మహిళలు అరుణను ఆదర్శంగా తీసుకోవాలి**
**-వర్ధన్నపేట ఏపీఎం వీర్ల వేణు**



**వర్ధన్నపేట,11ఫిబ్రవరి,తరంగాలు:** బాలింతలు గర్భిణీలతో పాటు మహిళలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని సెర్ప్-డిఆర్డిఏ ఏపిఎం వీర్ల వేణు అన్నారు.డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (పీడీ) కౌసల్యాదేవి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలో బృందావన మహిళా సమైక్య కార్యాలయంలో సోమ మంగళ రెండు రోజులపాటు (హెచ్డీ) మానవ అభివృద్ధి సూచికాలపై వివో ప్రతినిధులకు వివోఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ఏపీఎం వేణు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పని దినాలు పెరుగుతాయని తద్వారా ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక కృషి చేయాలని కోరారు.ప్రతిరోజు తినే ఆహారంలో పండ్లు,పాలు ,కాయకూరలు, పప్పు దినుసులు తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనదని తెలిపారు.ముందుగా ఇల్లంద తుంగభద్ర వివో,ఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన సందర్భంగా వర్ధన్నపేట సభ్య సమైక్యల ప్రతినిధులందరూ, క్షేత్రస్థాయి సిబ్బంది పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సమావేశంలో ఎస్విఈపి ఈపీఎం అశోక్,సీసీలు గోలి కొమురయ్య,స్వామి,రమేష్,ప్రతినిధులు సునీత,రజిత,వివిధ గ్రామాల అధ్యక్షులు స్వప్న, పుష్ప,సరిత,నజీమా,మౌనిక,ఎల్లమ్మ,సంధి పద్మ, భవాని,వివోఏలు కవిత,జ్యోతి,దయాకర్,పద్మ,రమ, కొండేటి సుమన్,రాయపర్తి వర్ధన్నపేట పర్వతగిరి ఎస్వీఈపి సిఆర్పిలు మెహబూబా,సునీత,కవిత, మౌనిక,మాధవి,మేనక,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై ప్రదర్శన



**కేసముద్రం, ఫిబ్రవరి 10, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని అగ్రికల్చర్ మార్కెట్లో జిల్లా ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్వో ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కొమిరె వెంకన్న కళాబృందం ప్రదర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారులు బండ వెంకన్న,జబర్దస్త్ రాజమౌళి,ఉప్పరి సురేష్,మిట్టగడుపుల భరత్,శారు వెంకటేష్,వంగూరి శ్రీనివాసరావు,దేశెట్టి ప్రవీణ్ కుమార్,పోతురాజు అశ్విని,చెడుపాక కవిత,ఈసం సింధుజ,సట్ల అంజలి,ఎండి యాకుశవాలి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంని కలిసిన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డితో భేటీఅయ్యా ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లు అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇది నీ పోరాట విజయం అని పలకరిస్తూ మంద కృష్ణ మాదిగకి శాలువా కప్పి సత్కరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొక్కలకొండా మల్లేష్ పార్థివ దేహానికి ఘనంగా నివాళులు

**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ క్యామ మల్లేష్**



**ఫిబ్రవరి 11(తరంగాలు):** ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల పరిధిలోని చోల్లేరు గ్రామం లో కొక్కలకొండా మల్లేష్ అనారోగ్యం తో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులఅర్పించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మరియు మాజీ ఏమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన లోడి సత్తమ్మకి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విత్ బీర్ల ఐలయ్య సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా అందజేశారు.ఈ కార్యక్రమంలో లింగరాజుపల్లి మాజీ సర్పంచ్ ఎర్ర గీతా విట్టల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి, నాయకులు ఎర్ర లింగారెడ్డి,మెట్టు తిరుమలరెడ్డి, మేకల మహేష్ రెడ్డి, ఎర్ర సంజీవ రెడ్డి, భూషి చంద్రయ్య, ఇంజమూరి పరమేష్, బోయిని ఐలయ్య ,అంబోజు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు





**-ఖమ్మం సిపి సునీల్ దత్**
**-రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు నిరంతరం పర్యవేక్షణ**
**-భూగర్భ జల,మైనింగ్ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ సమావేశం**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి11(తరంగాలు) ఖమ్మం :** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. అదనపు డీసీపీలు నరేష్ కుమార్ , ప్రసాద్ రావు తో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అధికారి సాయినాధ్, భూగర్భ జల శాఖ అసిస్టెంట్ అధికారి రమేష్ ఇతర అధికారులతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి సునీల్ దత్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.మైనింగ్ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.జీరో బిల్లులు,డబుల్ ట్రిప్,అదనపు లోడ్,నకిలీ బిల్లులు,తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం,అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.ప్రధాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలి.ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు..కారేపల్లి- కోతా లింగాలా క్రాస్ రోడ్ ముదిగోండ -వల్లాబి బోనకల్- వత్సవాయి మధిర టౌన్- అత్కూర్ క్రాస్ రోడ్ సతుపల్లి టౌన్- గంగారామ్ రింగ్ సెంటర్ చెక్ పోస్టులలో మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# శ్రీ కనకదుర్గమ్మ ప్రథమ వార్షికోత్సవం చివరి రోజు బోనాలు సమర్పణ

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ కనక దుర్గ సంతోషిమాత కాశీ విశ్వనాథ స్వామి ఆంజనేయ స్వామి గణపతి సుబ్రహ్మణ్య స్వామి ప్రథమ వార్షికోత్సవ ముగింపు సందర్భంగా మంగళవారం రోజున ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతుల ఆధ్వర్యంలో కనక దుర్గ దేవి అమ్మ వారికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు . అనంతరం అమ్మ వారికి బోనాలు సమర్పించారు . ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతులు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కనక దుర్గ దేవి అమ్మ వారికి మహిళలు వడి బియ్యం



పోసి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారని పిలిస్తే పలికే దైవం చేతులు ఎత్తి మొక్కితే చాలు నేను వున్నా అంటూ అభయం ఇచ్చే ఆదిపరాశక్తి అయినా కనక దుర్గమ్మ తల్లికి మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారని తెలిపారు . సాయంత్రం కనక దుర్గ దేవి అమ్మ వారి దేవస్థానం నుంచి గ్రామ వీధులల్లో ట్రాక్టర్లతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా



ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సాహంగా ప్రజలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# పట్టింపు లేని పంచాయితీ వ్యవస్థ

**నల్లబెల్లి / ఫిబ్రవరి 11 తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చాలా రోజులుగా మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రత నెలకొంది. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయకపోవడంతో రాత్రిపూట దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే పంచాయితీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు. మండలంలోని గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది.మండలంలో ఏ గ్రామంలో చూసినా పారిశుధ్య లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.కనీస సౌకర్యాలు లేక గ్రామాల్లో. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు చెత్తాచెదారం పేరుకుపోతున్నాయి. మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం, వీధులపరిశుభ్రత అనేది రోజు రోజుకి తగ్గి పోతుంది. పంచాయతీ అధికారులు వచ్చామా తమ పని చేసుకున్నమ అనే రీతి లో పంచాయితీ అధికారుల తీరు వుంది. ఇంకా నల్లబెల్లి మండలంలో పారిశుధ్యం కరువు అయినట్లేనా ఎక్కడ చూసినా చెత్త



చెదారం రోడ్ల వెంబడి మురుగునీరు పొర్లుతున్న పట్టించుకోని వైనం ఇంకా ఎన్నాళ్ళు ఈ పరిస్థితి ఇంత జరుగుతున్నా పారిశుద్ధ్యం వెనుకబడటానికి కారణం ఎవరు పంచాయితీ అధికారుల నిర్లక్ష్య లోపమా ఏంటి అనేది అర్థం కావడం లేదు నిత్యం మండలాధికారులు జిల్లా స్థాయి అధికారులు మండల కేంద్రాన్ని సందర్శిస్తూ ఉంటారు అయినా కూడా మండల



కేంద్రంలో పారిశుద్ధం నిర్లక్ష్యంగానే ఉంది మండల కేంద్రంలోని ఇలా ఉంటే గ్రామాల్లో పరిస్థితులు ఇంకా దారుణంగా ఉన్నాయి. నీటి నిల్వలు ఉండడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి మండల ప్రజలు వాపోతున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం






**పర్వతగిరి,(ఫిబ్రవరి 11)తరంగాలు:** రాష్ట్రంలో జరిగే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి మరియు రెండవ విడతలో చేయవలసిన పనులను గూర్చి పర్వతగిరి,వర్ధన్నపేట,రాయపర్తి మండలములకు చెందిన రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటి విడతలో రెండు నుండి మూడు గ్రామ పంచాయతీలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి,రిటర్నింగ్ అధికారుల ద్వారా అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ మరియు పరిశీలన,విత్ డ్రా, గుర్తులు కేటాయించడం జరుగుతుందని శిక్షకులు తెలియచేశారు. రెండవ విడతలో రిటర్నింగ్ అధికారులు వారికి కేటాయించిన గ్రామాలకు ముందు రోజే చేరుకుని,ఓటింగ్ ప్రక్రియను నిర్వహించి, గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవలసి ఉంటుందని చెప్పడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ ..ఎన్నికలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి,రాయపర్తి, వర్ధన్నపేట మండలాల ఎంపీడీవోలు శంకర్ నాయక్,కిషన్,వెంకట రమణ, టివోటి లు శ్రీనివాస్,సురేష్ బాబు, కృష్ణమూర్తి, ఏ. వి. ఆర్ చార్యులు,మూడు మండలాల ఎంపీఓలు శ్రీనివాస్, ప్రకాష్,ధనలక్ష్మి,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.డ్రాఫ్ట్ ఎంపిటిసి/జడ్పిటి సి సి పోలింగ్ కేంద్రాల లిస్ట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఎంపిటిసి/జడ్పిటి సి సి పోలింగ్ కేంద్రాల లిస్ట్ ను ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ఇట్టి పోలింగ్ కేంద్రాల మీద ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 13 వ తేదీ లోపు లిఖితపూర్వకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలన్నారు.

# మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు






**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు):** మన రాష్ట్రంలోని 5 జిల్లాలలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టుటకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని చంద్రుగొండ ములకలపల్లి గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా నిర్వహణ కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని అప్పటి నుండి 80 సంవత్సరముల వరకు ప్రతి సంవత్సరం వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్ మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్ ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏ పీ ఎంలు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్ పి ఓ లు, బి ఓ డి లు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

**-అదనపు కలెక్టర్ వేణుగోపాల్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు):** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయంను సజావుగా నడపండి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు):** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని బూడిద గడ్డ ఏరియాలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు కొమరయ్యను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి పిల్లల సంరక్షణ కష్టంగా ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ విద్య ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రైటర్ బస్తిలో శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)** మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మా అసోసియేషన్ ఆఫీసులో కల్లుగీత కార్మిక సంఘం మండల కన్వీనర్ విక్రం గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరనకి ముఖ్య అతిథులుగా మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, కాంగ్రెస్ పార్టీ చిన్న గూడూరు బ్లాకు నాయకులు గునిగంట కమలాకర్, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, గౌడ సంఘం నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న గౌడ్, ముంజల రాజేందర్ గౌడ్, కార్తీక్ గౌడ్, తీగల రాజేందర్ ఎల్ఐసి ఏజెంట్, గంధసిరి సోమయ్య గౌడ్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

-ఎస్సై సురేష్





**నర్సింహులపేట , ఫిబ్రవరి 11, (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా ఎస్.పి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై మాలోత్ సురేష్ హెచ్చరికలు చేశారు. రామన్నగూడెం , కౌసల్య దేవి పల్లి, పకీర తండా , కొమ్ములవంచ, జయపురం ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవన్నారు.ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి కోర్టు లో డిపాజిట్ చేస్తామని,గతం లో ఇట్టి ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయబడునని,మరల ఇసుక రవాణా చేయబడినట్లైతే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కు తాండవ కృష్ణా భారతీయ నృత్యోత్యవ కార్యక్రమానికి ఆహ్వానం...



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)**
ఈ నెల 17వ తారీఖున హైదరాబాదులోని రవీంద్రభారతి వేదికగా తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ,తాండవ కృష్ణా ఆధ్వర్యం లో జరగబోయే 15 వసంతాల నాట్య ఉత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొనలని తాండవ కృష్ణా కమిటీ సభ్యులు ఆహ్వానించారు.అలాగే 15 వ సంవత్సర నివేదిక పుస్తకం మరియు పోస్టర్ ను ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తాండవ కృష్ణ ఉమెన్స్ ఆర్గనైజర్ అధ్యక్షురాలు ఉదయశ్రీ, లావణ్య, సింధు ,అరుణ, రమ్యకృష్ణ జ్యోతి, సంతోషి ,సుహాసిని, దివ్య, దేవి వీరితో పాటు తాండవ కృష్ణ కమిటి మహిళా సభ్యులు పాల్గొన్నారు.




# మీ సేవ.. రేట్లు మా ఇష్టం!..

**-నల్లబెల్లి నిర్వాహకుల అదనపు దందా**
**-కష్టమర్ల నుంచి ఎక్కువగా వసూలు**
**-మూడు, నాలుగు రెట్లు చార్జి**
**-బర్త్, డెత్, క్యాస్ట్ ఏదైనా ఒకటే రేటు**
**-సెంటర్లలో రెగ్యులర్ తనిఖీలు ల్లేవ్**
**-నామ్ కే వాస్తేగా సిటిజన్ చార్టు**
**-పట్టించుకోని బల్దియా ఆఫీసర్లు**

**నల్లబెల్లి / ఫిబ్రవరి 11 తరంగాలు:**
నల్లబెల్లి మండల మీ సేవ కేంద్రాల్లో ఏ సర్టిఫికెట్కు అప్లయ్ చేసుకున్నా అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే నిర్వాహకులు మూడు, నాలుగు రెట్లు ఎక్కువగా తీసుకుంటున్నారు. అదనంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగితే పని చేయమని తేల్చి చెబుతున్నారు. అధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. ఇటీవల బర్త్, డెత్ సర్టిఫికెట్లలో టెక్నాలజీతో సిటిజన్ సేవలను మరింత సులభతరం చేశామంటూ అన్ని సేవలను మీ సేవకు బదలాయించి అధికారులు చేతులు దులుపుకోగా నిర్వాహకులకు ఇది వరంగా మారింది.

### ఏ సర్టిఫికెట్ అయినా అంతే..

మీసేవ చార్జీల కింద ఏ సర్టిఫికెట్ కైనా ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 45 వసూలు చేయాలి. జనం అవసరాలను ఆసరాగా చేసుకుని ఒక్కోదానికి రూ. 100, కొన్నిచోట్ల అంతకంటే ఎక్కువగానే వసూలు చేస్తున్నారు. కొందరు అప్లికేషన్ చేసిన సమయంలో కాకుండా ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇచ్చేటప్పుడు ఎక్కువగా తీసుకుంటున్నారు. కొన్ని మీసేవ కేంద్రాల్లో భాగంగా రూ. 150 నుంచి 200, కొన్నిచోట్ల అంతకు రెట్టింపే లాగుతున్నారు. ఇలా అన్ని సర్వీసుల మీద అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆపై.. జిరాక్స్, ఫొటో, ఆధార్ స్కానింగ్ల పేరిట ఇంకొంత చార్జి చేస్తున్నారు. ఇదంతా సెంటర్లలో బహిరంగగానే జరుగుతున్నా సంబంధిత అధికారులకు కనిపించడం లేదు. సెంటర్ల తనిఖీలు కూడా చేపట్టడడం లేదు.

### అధిక వసూళ్లకు పాల్పడుతు

ప్రభుత్వం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకునే సర్టిఫికెట్లను బట్టి ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటును ప్రభుత్వం నిర్ణయించింది.కానీ మీసేవ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. క్యాస్ట్ ,ఇన్ కామ్ , రెసిడెన్సి సర్టిఫికెట్లకు 45 ధరను చెల్లించవలసి ఉంటుంది . కానీ ఒక్కొక్క సర్టిఫికెట్ కు అదనంగా 15 రూపాయలు కలిపి 60 రూపాయల వసూలు చేస్తున్నారు . అలాగే సర్టిఫికెట్ ఫారాన్ని కూడా రెండు రూపాయల దానిని ఐదు రూపాయలకు వసూలు చేస్తున్నారు . అలాగే మిగతా సర్టిఫికెట్ కూడా చెల్లించవలసిన ధర కంటే 50 నుంచి 100 వరకు అధికంగా ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




### సిటిజన్ బోర్డుల్లేవ్

మీ సేవ సెంటర్లలో సర్వీసు చార్జీల ధరల పట్టిక(సిటీజన్ చార్ట్) తప్పనిసరిగా ఉండాలి. అయితే, చాలా సెంటర్లు స్పష్టమైన సమాచారంతో చార్ట్స్ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వసతులు కూడా కల్పించడం లేదు. చార్ట్లో అక్షరాలు కనిపించకుండా ఏదో మొక్కుబడిగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మీ సేవ కేంద్రాల్లో తప్ప మిగతా ప్రైవేట్ సెంటర్లలో నిర్ణయించిన ధరల కంటే అదనంగా ఎలాంటి భయం లేకుండానే వసూళ్లకు పాల్పడుతున్నారు.

### పటించుకొని అధికారులు..

మీ సేవా నిర్వహకులు ఇలా చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తే మీ సేవ నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటే.. ఇలా మీసేవ వారు అధిక వసులతో పాటు వచ్చిన వారికి వెంటనే సర్టిఫికెట్లకు ఆన్లైన్ చేసి ఇస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోరని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మీసేవ సంబంధించిన అధికారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలుస్తుంది. ఇది జిల్లా అంతట అదేవిధంగా మీ సేవ నిర్వాహకులు అధిక ధరలకు వసులు తెలుస్తుంది . ప్రతి మీ సేవ సెంటర్లో ఆన్లైన్ సెంటర్ కూడా నడుపుకుంటూ సర్టిఫికెట్ల కోసం వచ్చిన ప్రజలను రోజుల కొద్దీ తిప్పుకుంటున్నారని తెలుస్తుంది.

### గంటలకు మీసేవ వద్ద పడిగాపులు..

మీసేవ నిర్వాహకులు మీసేవ సర్వీస్ తో పాటు తో పాటు ఆన్లైన్ సర్వీసులు కూడా పెట్టుకోవడం జరుగుతుంది . అయితే ఎమ్మార్వో ఆఫీస్ ఇతర శాఖల నుంచి వచ్చే ఆన్లైన్ దరఖాస్తు అవి ఎట్టి పరిస్థితుల మరొకరి దగ్గరికి వెళ్లిన చేసే పరిస్థితి లేదు. దానిని గుర్తించిన నిర్వాహకులు దరఖాస్తు తీసుకువచ్చిన వారి నుంచి వద్ద అప్లికేషన్ ఫామ్ తో పాటు ముందే ఫీజు తీసుకుని ఇప్పుడు ఆన్లైన్ సర్వీస్ పనిచేయడం లేదని సర్వర్ బిజీ గా వస్తుందని సాకులు చెబుతున్నారు . మీసేవ వద్దకు వెళ్లిన దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను తీసుకొని వారికి ఆన్లైన్ పనిచేయగానే వెంటనే ఆన్లైన్ చేస్తామని చెబుతున్నారు. వారికి పనిలేని ఖాళీ సమయంలో వాటిని ఆన్లైన్ చేస్తున్నారు.

# జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు)**
మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్, అధికారులకు, ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనలు అమలు చేస్తూ పనిచేయాలని, సంబంధిత సిబ్బందికి సూచించారు,జిల్లాలో (18) జడ్పిటిసి స్థానాలకు (18) రిటర్నింగ్ అధికారులు, (193) ఎంపీటీసీ స్థానాలకు (63) మంది రిటర్నింగ్ అధికారులు, (63) మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి మాస్టర్స్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్ లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించడం జరిగిందని ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా గాని ఫోన్ లో గాని క్లారిఫికేషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని, ప్రతి దానికి సమాధానం ఎన్నికల సంఘం జారీ చేసిన ఆర్వో బుక్ లో ఉంటుందని తెలిపారు, ఈ శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కే.వీరబ్రహ్మాచారి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

**-సింగరేణి భవన్ లో నిర్వహించిన సీనియర్ అధికారులు**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి..? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలి

**-ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుంది**

**-బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి గ్రామాల్లో ఎలాంటి మార్పు జరిగిందో నేరుగా గ్రామంలో కార్యకర్తలు నాయకులను ఆడిగితేలుసుకున్నారు. గ్రామాల్లో నాయకులు,కార్యకర్తలు అందరూ కలసికట్టుగా ఉండాలని సమన్వయ లోపం లేకుండా ఉండాలని వారికి సందేశమిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బొమ్మలరామారం మండలంలో ఎక్కువ నిధులు కేటాయిచడం జరిగిందన్నారు. బొమ్మలరామారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మరికొద్ది రోజులల్లో బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా, రైతు భీమా,ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్,500కె గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.ఐకమత్యంగా పనిచేస్తేనే గెలుపును సులభంగా చేరుకుంటామని అన్నారు.

## లింగగిరి లో మొక్కలు నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య





**తరంగాలు ఫిబ్రవరి 11 చెన్నారావుపేట**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో బోనాల పర్వదినం పురస్కరించుకొని నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్ అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్ వారి ఇరువురిచే రావి వేప మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి పశుపక్షాదులకు చెట్లే జీవనాధారం కనుక పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచడం చెడు గాలిని ఆకర్షించుకొని మంచి వాతావరణాన్నిఅందిస్తాయన్నారు. మనం నాటిన ఈ మొక్కలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే వటవృక్షాలు కావాలని భక్తులకు మానవాళి పశుపక్షాదులకు గాలి నీడ ఫలములు అందించాలని వన ప్రేమికుడు సమ్మయ్య భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్ లింగగిరి ఎంపీటీసీ పరకాల లక్ష్మీ రాజన్న గౌడ్ గుండెబోయిన బిక్షపతి గౌడ్ గొడిశాల సదయ్య గౌడ్ మంద సోమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘణపురపు సహిష్ణ ని ఆశీర్వదించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)**
మా అన్నయ్య ఘణపురపు అంజయ్య సుభాషిణి వదినమ్మ దంపతుల చిన్న కుమారుడు అనతికాలంలోనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల వైద్య నిపుణులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన డాక్టర్ ఘనపురపు అరవింద్ - డాక్టర్ రమ్య శ్రీ.దంపతుల కుమారుడు చిరంజీవి-సహిష్ణ-మా మనవడికి ప్రథమ జన్మదినం సందర్భంగా ఆర్ సి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వేడుకకు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం,రజిత దంపతులు, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, మాధురి దంపతులు కుటుంబ సభ్యులతో హాజరై నూతన పట్టు వస్త్రాలు బహుకరించి డాక్టర్ అరవింద్ రమ్య శ్రీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి చిరంజీవి సహిష్ణ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం జీవించాలని జీవితంలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందజేయడం జరిగింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలకు మొదటి లబ్ధిదారులు గిరిజనులు, దళితులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)**
కేసీఆర్ సంక్షేమ పథకాలకు మొదటి లబ్దిదారులు గిరిజనులు, దళితులే, కానీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో గిరిజనులకు పద్నాలుగు నెలలు గా పద్నాలుగు పైసల పని కాలేదు.ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నాం.ఈ వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, గిరిజన ప్రముఖులు హాజరవుతారు,గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు.మాజీ మంత్రి , శాసన మండలి బి ఆర్ ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్,పిలుపునిచ్చారు.

జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## కేంద్ర ప్రభుత్వం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు)**
ఢిల్లీలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అయిన ఫిబ్రవరి 15 నాడు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా మరియు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించేలా జీవో విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని కిషన్ రెడ్డి కి మనవి చేసిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్ , ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డా కళ్యాణ్ , ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రవి నాయక్ ,రాష్ట్ర నాయకులు శ్రీ రితేష్ రాథోడ్ ,సభావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం

**"మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11(తరంగాలు)**
నిన్నటి నుండి, భారతదేశంలో రక్త అవసరాలకు "104" ప్రత్యేక నంబర్ కానుంది." "Blood_On_Call" అనేది సేవ పేరు. ఈ నంబర్‌కు కాల్ చేసిన తర్వాత,40 కిలోమీటర్ల పరిధిలో, నాలుగు గంటల్లోపు,రక్తం డెలివరీ అవుతుంది..బాటిల్ కు రూ.450/- మరియు రవాణాకు రూ.100/-. దయచేసి ఈ సందేశాన్ని మీరు సంప్రదించిన ఇతర స్నేహితులు, బంధువులు మరియు సమూహాలకు ఫార్వార్డ్ చేయండి.

## మహిళలకు ఆర్టీసీ ప్రత్యేక బహుమతి పథకం

### లక్కీ డ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత



**మిర్యాలగూడ,11ఫిబ్రవరి,తరంగాలు:**
డీలక్స్, లగ్జరి బస్సుల్లో ప్రయాణించే మహిళలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బహుమతి పతకాన్ని ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ఆర్టీసీ ఏడాది పాటు నిర్వహించే లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నుండి విజయవాడకు డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులు తమ టిక్కెట్ల వెనుక భాగంలో తమ పేరు,ఫోన్ నంబర్ వ్రాసి,బస్సులో డ్రైవరు సీటు వెనుక ఉన్న గిఫ్ట్ బాక్స్‌లో వేస్తే,లక్కీ డ్రా ద్వారా ముగ్గురు మహిళలకు మిర్యాలగూడ బస్టాండ్ ఆవరణలో బహుమతులు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా జనవరి 15-31 తేదీలు ప్రయాణించిన వారిలో లక్కీ డీప్ డ్రాలో విజేతలుగా నిలిచిన మహిళలకు మంగళవారం ఆర్టీసీ అధికారులు బహుమతులు అందజేశారు. లక్కీ డ్రాలో గెలుపొందిన వారిలో మిర్యాలగూడలోని దివాలత్ పురంకు చెందిన జె యాదమ్మ,కోదాడకు చెందిన శివలీల,హుజూర్ నగర్ కు చెందిన ఎం సునీత లకు మిర్యాలగూడ ఆర్టీసీ బస్ డిపో ఏఎం (టి ) డి భారతీ బాయి,ఎంఎఫ్ (ఈ )యాదగిరి, డిప్యూటీ సూపరిండెంట్(పీ )జి యాదగిరి లు

# ఆదేశాలు అమలయ్యేనా?





-నర్సింహులపేట మండలంలోని ఆకేరు వాగులో ఇసుక తవ్వకాలను పరిశీలిస్తున్న ఎస్పీ రాంనాథ్ కేకన్

**నర్సింహులపేట ఫిబ్రవరి 11 తరంగాలు :**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఎలాంటి అనుమతులు లేకుండా. ఆకేరు, పాలేరు, మోరంచ, యశ్వంతాపూర్, చలివాగు పరివాహక ప్రాంతాల్లో నుంచి అక్రమార్కులు వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ముఖ్యంగా ఆకేరు నాగులో తవ్వకాలకు అంతేలేదు. వర్ధన్నపేట, ఐనవోలు మండలాల్లో వాగు పరివాహక ప్రాంతంలో జేసీబీ యంత్రాలతో ఇసుకను తోడేస్తున్నారు. మానుకోట జిల్లా తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని నర్సింహులపేట, నెల్లి కుదురు, చిన్న గూడూరు మండలాల్లోని వాగు వరద బ్లోంచి ఇసుకను తోడుతూ రవాణా చేస్తున్నారు. ఇక్కడి నుంచి దాదాపు 600 ఇసుక ట్రాక్టర్లు పట్టణాలకు తరలి స్తున్నట్లు తెలుస్తోంది. వర్ధన్నపేట, మామునూరు ఏసీపీ పరిధి, తొర్రూరు సబ్ డివిజన్ పరిధి పోలీస్ స్టేషన్లలోని అధికారులకు ఈ అక్రమ ఇసుక దందా కాసులు కురిపి స్తోంది. ఈనేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాపై సీఎం. రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఇసుర సూపియాపై ఉక్కుపాదం మోపాలని... రీచ్ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. అయితే, ముఖ్యమంత్రి ఆదేశాలు అమలవుతాయా? అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడు తుందా? అనేది వేచి చూడాల్సిందే

### సీఎం కీలక ఆదేశాలు

అక్రమార్కులను ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని, అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. అందుకు జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక ఐక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇనుడ లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అక్రమార్కులపై ఉక్కుపాదం..

### -మానుకోట ఎస్పీ రాంనాథ్ కేకన్

ఇసుక అక్రమ రవాణాపై మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడి అక్కడ తనిఖీలు చేపడుతూ అక్రమార్కులను పరుగులు

**-ఉమ్మడి జిల్లాలో జోరుగా ఇసుక దందా**
**-వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా**
**-ఆకేరు వాగులో అంతులేని తవ్వకాలు**
**-ఆ పోలీస్ స్టేషన్లకు**
**-కాసులు కురిపిస్తున్న వ్యాపారం**
**-అక్రమార్కులకు కొందరు ఖాకీల సహకారం!**
**-ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్**

**-మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కీలక ఆదేశాలు రంగంలోకి మానుకోట ఎస్పీ రాంనాథ్ కేకన్ ..**
**-నర్సింహులపేట మండలంలో ఇసుక ర్యాంప్ ల పరిశీలన**
**-అక్రమ రవాణాను మానుకోవాలంటూ సీరియస్ వార్నింగ్**
**-ఇక్కడి నుంచి దాదాపు 600 ఇసుక ట్రాక్టర్లు పట్టణాలకు తరలింపు..!**

పెట్టిస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని రామన్న గూడెం, కౌసల్యాదేవిపల్లి, ఫకీర తండా, బొజ్జన్నపేట, జయపురం కొమ్ములవంచ గ్రామాల్లోని ఆకేరు వాగు నుంచి అనుమ తులు లేకుండా కొంత మంది ఇసుక రవాణాకు పాల్ప డుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగ ళవారం ఇసుక రవాణా చేస్తున్న ర్యాంపులను తనిఖీ చేశారు. వాగులోకి దిగి ఇసుకను పరిశీలించారు. అనుమతి లేకుండా పిడికెడు ఇసుక బయటకు పోవొద్దు. అలసత్వం వహిస్తే పదిలేది లేదంటూ అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. ఇసుక మాఫియా సూత్రదా రులు, పాత్రధారులు. పైరవీకారులు ఏ రంగంలో ఉన్నా, ఏ స్మృతిలో ఉన్నా సరే జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆఖరిసారిగా చెపుతున్నాం మీరు మారండి, ఇసుక అక్రమ రవాణాను మానుకోండి అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పర్యటనతో ఇసుకాసురులు వణికిపోతు న్నారు. అంతకుముందు ఎస్సై సురేష్ మాట్లాడుతూ. మండలంలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు. లేకుండా పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు నరసిం హులపేట మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతు న్నట్లు తెలిపారు.

# ఎయిడ్స్ /హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)**
స్థానిక ఐఎంఏ హాల్ నందు జిల్లాలోని యం. యల్. యచ్ పి లు, ఇతర లైన్ శాఖల తో నిర్వహించిన సమన్వయ రివ్యూ సమావేశంనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి/ ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో యం ఎల్ చ్ హెచ్ పి లు తప్పనిసరిగా చేయాలని ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే అటువంటి వారిని సంపూర్ణ సురక్ష కేంద్రాలకు పంపించి నిర్ధారణ చేసి మందులు ఇప్పించాలని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన కల్పించాలని ఈ మధ్యకాలంలో హెచ్ఐవి కేసులు జిల్లాలో పెరగడం ఆందోళనకు గురి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. క్షత్రస్థాయిలో సిబ్బంది అవగాహన నిర్వహించినప్పుడు అపరిచితులతో లైంగిక సంపర్కం కూడదని, గర్భిణీ




స్త్రీలకు విధిగా హెచ్ఐవి టెస్టును నిర్వహించడం ద్వారా ఒకవేళ హెచ్ఐవి పాజిటివ్ గా నిర్ధారణ అయితే తల్లి నుండి బిడ్డకు సంక్రమించకుండా చూసుకోవచ్చని ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చునని ఆయన పేర్కొన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మంత్రాలలో పనిచేసే ఎంఎల్ఎహెచ్పీలు అన్ని జాతీ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడం లో ముందంజ లో వుండాలని తెలిపారు ఈ



కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్ ,క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ యు ఓ రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ లు పురుషోత్తం , గీత,సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ లు, యం ఎల్ యచ్ పి లు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ శాంత రాజ్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (తరంగాలు)**
ఇసుక సురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ అధికారులను అదేశించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ .జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ( పిడిపిపి యాక్ట్, మైన్స్ యాక్ట్ ) కేసులు పెట్టడం జరుగుతుంది.అని అన్నారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్య అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు.





# స్థానిక సమరానికి సై అంటున్న యువనేత

# కుల్ల యాకాంతం

పెద్ద,చిన్న నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి



- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,యూత్ అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆశీస్సులు వుంటాయని ధృఢ నమ్మకం
- ఒక్క అవకాశం ఇస్తే వెంకట్రావుపల్లి గ్రామస్థులకు సేవ చేస్తానంటున్న యువనేత
- గ్రామంలోని ప్రతి కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు
- పోచమ్మ,బొడ్రాయి నిర్మాణాలతోపాటు హనుమాన్ ఆలయ నిర్మాణమే ధ్యేయం
- ప్రధాన సమస్య కోతుల బెడద లేకుండా చర్యలు
- ప్రధాన కూడళ్లలో హైమాస్ విద్యుత్ దీపాల ఏర్పాటు
- ఖచ్చితమైన భవిష్యత్ ప్రణాళికలతో ముందడుగు
- పార్టీకి విధేయుడిగా చేసిన సేవలను గుర్తించి అవకాశం కల్పించే యోచనలో పార్టీ వర్గాలు
- ఇప్పటికే గ్రామస్థుల మద్దతు కూడగట్టుకొని జోరుగా ప్రచారం
- యాకాంతంకే టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమంటున్న ప్రజలు




**వర్ధన్నపేట,11ఫిబ్రవరి,తరంగాలు:** గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న విధంగా గ్రామ దేవతల ఆలయాల నిర్మాణం(పోచమ్మ),బొడ్రాయి ప్రతిష్టాపన,ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంతో పాటు గ్రామం అంతటా ప్రజల రక్షణ కోరకు అన్ని కాలనీలను సిసి కెమెరాల పహారాలోకి తెచ్చి ప్రధాన కూడళ్లల్లో హై మాస్ లైట్లను ఏర్పాటు చేసే విధంగా ఖచ్చితమైన భవిష్యత్ ప్రణాళికతో ముందుకు సాగడమే కుల్ల యాకాంతం లక్ష్యమని అంటున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి నాంది పలుకుతానని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం అంటున్నారు.దశాబ్ద కాలంగా రాజకీయ క్షేత్రంలో ఉంటూ నాటి అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిత్యం ప్రజల పక్షం ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేసిన తనకే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆశీస్సులు తనకే ఉంటాయనే ధృఢ నమ్మకంతో యువజన నాయకుడు కుల్ల యాకాంతం ముందుకు సాగుతున్నారు.వెంకట్రావుపల్లి గ్రామ ప్రజల మద్దతు కూడగట్టుకొని గ్రామ అభివృద్ధి సాకారానికి కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.గ్రామాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కేలా చేయడమే తన లక్ష్యమని,గ్రామ ప్రజల ఆశలు,ఆకాంక్షలపై పూర్తి అవగాహన కలిగి వున్నానని,ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు నచ్చేలా గ్రామ రూపురేఖలు మారుస్తానని అందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ యువనేత కుల్ల యాకాంతం. స్వార్ధమే శ్వాసగా సాగుతున్న నేటితరం రాజకీయాల్లో దశాబ్దన్నర కాలంగా ప్రజలకు తన వంతు తోచిన సాయం చేయడమే తప్ప మరో విషయం తెలియని యువనేతగా కుల్ల యాకాంతం వర్ధన్నపేట రాజకీయాల్లో రెండు దశాబ్దాల నాయకులందరికి పార్టీలకతీతంగా సుపరిచితుడే. రైతు కుటుంబంలో జన్మించిన కుల్ల యాకాంతం విధ్యార్ధి దశ నుండే విధ్యార్ధి సమస్యలపై పోరాటం ప్రారంభించాడు.పోరాడే విధానంలో అతని ఆసక్తి పలు సంధర్భాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది.గ్రామీణ ప్రాంతంలో పుట్టడం వలన గ్రామాల్లో అన్ని వర్గాల సమస్యలపై ప్రత్యేక అవగాహన ఉన్నది.పాలకులు,పార్టీలు అధికారం చేపట్టి,దిగిపోతున్నా కళ్లముందే ఇంకా దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం లభించకపోవడం యాకాంతం మదిలో కొత్త ఆలోచనను రేకెత్తించింది.ఏనాటికైనా గ్రామ ప్రజల సహకారంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై గ్రామ రూపు రేఖలు మార్చాలన్నదే ప్రధాన లక్ష్యంగా గత 6 ఏండ్లుగా మరింత బలంగా తన శక్తినంత కూడగట్టుకుని ప్రజాక్షేత్రంలో ముందుకు సాగుతున్నారు.ప్రజల ఆకాంక్షలు నెరవేరాలన్నా, నిజమైన అభివృద్ధి జరగాలన్న గ్రామం పట్ల ప్రత్యేక విజన్ ఉన్న వ్యక్తికే సాధ్యమౌతుందనే భావనతో ప్రజల్లో చైతన్యం తెస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## ప్రజలు మద్దతిస్తే అభివృద్ధి సాకారానికి కృషి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రథమ పౌరుడిగా పోటీలో నిలవాలనే కృత నిశ్చయంతో ఉన్న యాకాంతం ప్రజలందరు మద్దతిస్తే ధైర్యంగా పోటీలో పాల్గొని ప్రజల ఆశిర్వాదాన్ని పొందాలని ఆశిస్తున్నారు.గ్రామంలో ప్రతి గడపకు ప్రత్యేక పరిచయం అవసరం లేని కుల్ల గ్రామాన్ని కనివిని ఏరుగని రీతిలో అభివృద్ధి చేయడమే ఎంజెంగా చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రజలందరు ఎకధాటిగా మద్దతిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.గ్రామలో యువత,పురుషులు,మహిళలు,వృద్దులు అనే తేడా లేకుండా అందరికి అందుబాటులో ఉంటున్న యాకాంతం ప్రజలు సహకరిస్తే మరింత సమయాన్ని గ్రామ,ప్రజల సేవకు వినియోగించే అవకాశం ఉంటుందని యాకాంతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## రానున్న 5 ఏళ్లల్లో పూర్తి చేస్తా :కుల్ల యాకాంతం

గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న విధంగా గ్రామ దేవతల ఆలయాల నిర్మాణం(పోచమ్మ), బొడ్రాయి ప్రతిష్టాపన,ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంతో పాటు గ్రామం అంతటా ప్రజల రక్షణ కోరకు అన్ని కాలనీలను సిసి కెమెరాల పహారాలోకి తెచ్చి ప్రధాన కూడళ్లల్లో హై మాస్ లైట్లను ఏర్పాటు చేసే విధంగా ఖచ్చితమైన భవిష్యత్ ప్రణాళికతో ముందుకు సాగడమే కుల్ల యాకాంతం లక్ష్యమని అంటున్నారు.ప్రధాన సమస్యలను గుర్తిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి మండలంలో వెంకట్రావు పల్లె (బొక్కలగూడెం) గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న విధంగా గ్రామ దేవతల ఆలయాల నిర్మాణం(పోచమ్మ),బొడ్రాయి ప్రతిష్టాపన,ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం చేసి గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరింపజేస్తానని అంటున్నారు.అదేవిదంగా గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రజలు,రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అధికారుల చొరవతో గ్రామంలో కోతుల బెడద లేకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



# సూర్యతో నటించడం గర్వంగా ఉంది

## – పూజా హెగ్డే

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.



# పిచ్చెకించిన ఎన్టీఆర్

## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.



# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**